www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (AP)

## SUMMATIVE ASSESSMENT – I

## TENTH TELUGU MODEL PAPER

## PAPER – I

సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | మొత్తం మార్కులు: 40

సూచనలు:

i) విద్యార్థులకు ప్రశ్నపత్రం చదువుకోవడానికి అదనంగా 15 నిమిషాలు సమయం ఇస్తారు. మిగిలిన 2.30 గంటల సమయంలో ఇచ్చిన ప్రశ్నలకు (పార్టు – A, B) సమాధానాలు రాయాలి.

ii) పార్టు – A ప్రశ్నలకు జవాబులు సమాధానపత్రంలో రాసి, దానికి పార్టు – B ప్రశ్నపత్రాన్ని జతచేసి ఇవ్వాలి.

సమయం: 2 గం.15 ని. | పార్టు – A | మార్కులు: 30

**I. అవగాహన – ప్రతిస్పందన** (12 మార్కులు)

**1. కింది పద్యాల్లో ఒక దానికి ప్రతిపదార్థం రాయండి.** 4 × 1 = 4

(అ) శివరాజంతట మేల్ముసుంగుc దెరలో-స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామినిc బోలు నా యవనకాంతారత్నమున్ భక్తి గౌ
రవముల్ వాఱంగc జూచి పల్కె "వనితారత్నంబు లీ భవ్యహైం
దవభూజంగమ పుణ్యదేవతలు; మాతా! తప్పు సైరింపుమీ!"

(ఆ) వడిగొని తేకులుప్పతిల వాలిన కేసరముల్ దలిర్పc బు
ప్పొడి దలమెక్కి తేనియలు పొంగి తరంగలుcగాc జెలంగి పైc
బడు నెలదేటిcదాcటులకుc బందువులై నవసౌరభంబు లు
గ్గడువుగ నుల్ల సిల్లె ఘనకైరవషండము నిండువెన్నెలన్

**2. కింది పద్యాల్లో ఒకదాన్ని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి.** 1 × 4 = 4

(అ) "మా సర్దారుడు తొందరన్ బడి .............
.............. దాల్మి సారింపుమీ!"

(ఆ) తన దేశంబు స్వభాష ............
............ దేవా! భక్త చింతామణీ!

**కింది పరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** 4 × 1 = 4

క్రీ.శ. మొదటి శతాబ్దిలో అమరావతి ప్రాంతంలో దొరికిన శాసనంలో **నాగబు** అనే తెలుగు పదం తొలిసారిగా కనిపించింది. **నాగబు** అంటే నాగజాతి అని అర్థం. అంటే ఒకటో శతాబ్ది నాటికే అమరావతి మహానగరంగా విరాజిల్లిందన్న మాట! గలగల పారే కృష్ణమ్మ ఒడ్డున వర్ధిల్లిన అమరావతి నగరానికి ఎంతో చారిత్రక ప్రాధాన్యం ఉంది. మెగస్తనీస్ తన **ఇండికా** గ్రంథంలో అమరావతి గురించి ప్రస్తావించాడు. చంద్రగుప్త మౌర్యుడి కాలం నాటికే ఆంధ్ర సామ్రాజ్యం ప్రబలంగా ఉన్నట్లు తెలియజేశాడు.

ప్రశ్నలు:

3. అమరావతి ఏ నది ఒడ్డున ఉంది?

4. మెగస్తనీస్ రచించిన గ్రంథ ఏది?

www.eenadupratibha.net

**5.** పై పేరా ఏ పట్టణం గురించి తెలియజేస్తుంది?

**6.** పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

**II.** వ్యక్తీకరణ – సృజనాత్మకత (18 మార్కులు)

**కింది లఘు ప్రశ్నలకు అయిదు లేదా ఆరు వాక్యాల్లో సమాధానం రాయండి.** **4 × 2 = 8**

**7.** 'వెన్నెల' పాఠ్యభాగ కవిని గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

**8.** 'పీఠిక' ప్రక్రియ గురించి వివరించండి.

**9.** నైతిక విలువలు అంటే ఏమిటి? మీకు తెలిసిన నైతిక విలువలు రెండింటిని రాయండి.

**10.** 'వివేకహీనుడైన ప్రభువును సేవించడం కంటే వనవాసముత్తమం" అని ఎవరు, ఎందుకు బాధపడ్డారు?

**కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి పది లేదా పన్నెండు వాక్యాల్లో సమాధానం రాయండి.** **2 × 5 = 10**

**11.** వెన్నెల పాఠ్యభాగ సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.

**(లేదా)**

శివాజీ తెలిపిన భారతావని భాగ్య కల్పలతలు ఎవరు? వారిని గురించి రాయండి.

**12.** "పల్లెటూళ్లు ప్రశాంత జీవితానికి పుట్టిళ్లు" దీన్ని సమర్థిస్తూ రాయండి.

**(లేదా)**

అమరావతి సాంస్కృతిక వైభవాన్ని వివరించండి.

సమయం: 30 నిమిషాలు **పార్టు – B** మార్కులు: 10

సూచన: విద్యార్థులు పార్టు – B సంబంధించిన జవాబులు ఈ ప్రశ్నపత్రంలోనే పూరించి సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వాలి.

$20 \times \frac{1}{2} = 10$

**III. భాషాంశాలు**

**కింద గీత గీసిన పదాలకు సరైన సమాధానాన్ని బ్రాకెట్లలో గుర్తించండి.**

1. నవ సౌదామిని బోలు (అర్థాన్ని గుర్తించండి.) ( )
   1) స్త్రీ 2) భూమి 3) మెరుపు 4) పూవు
2. జీవనము బుద్బుద ప్రాయము (అర్థాన్ని గుర్తించండి.) ( )
   1) బుడగ 2) బురద 3) పంకము 4) కలువ పూవు
3. ఈ దేహం శాశ్వతం కాదు. (పర్యాయ పదాలు గుర్తించండి.) ( )
   1) వైభవం, ఖ్యాతి 2) శరీరం, మేను 3) కీర్తి, ఖ్యాతి 4) వృక్షం, చెట్టు
4. కువలయాలకు చంద్రుడంటే ఇష్టం. అందుకే కలువలు రాత్రి వికసిస్తాయి. (సరైన పర్యాయ పదాన్ని గుర్తించండి.) ( )
   1) పద్మం 2) తామర 3) నళినీ పుష్పం 4) కైరవం
5. నీటికి ఆధారమైంది సముద్రం (వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించండి.) ( )
   1) పయోధి 2) జీమూతం 3) ధరణి 4) ముత్యం
6. పుత్రుడు ఉదయించెను. (వ్యుత్పత్త్యర్థక పదాన్ని గుర్తించండి.) ( )
   1) దేహాన్ని ధరించేవాడు 2) పున్నామ నరకం నుంచి రక్షించేవాడు
   3) స్నేహం గలవాడు 4) దయ గలవాడు
7. మూర్ఖులకు నీతి చెప్పడం వృథా! (వికృతిని గుర్తించండి.) ( )
   1) మూర్కుడు 2) ముర్కుడు 3) మొరకు 4) మొరుగు
8. దోసము నెంచకుమీ (ప్రకృతిని గుర్తించండి.) ( )
   1) దోశం 2) దోసెం 3) దేశం 4) దోషం
9. పాము పడగ విప్పింది. నెమలి పురి విప్పింది (సరైన నానార్థక పదాన్ని గుర్తించండి.) ( )
   1) కుండలి 2) కుంద్రం 3) పన్నగం 4) మయూరం
10. వారు చదివిన పద్యపాదం వినగానే, వినయ పూర్వకంగా ఆయన పాదాలకు నమస్కరించాను
    (సరైన నానార్థక పదాన్ని గుర్తించండి.) ( )
    1) ఫలితం 2) కేలు 3) చరణం 4) శరణం
11. జీవనోపాధి కోసం వలస పోతున్నారు. (సంధిని గుర్తించండి) ( )
    1) సవర్ణ దీర్ఘసంధి 2) గుణ సంధి
    3) వృద్ధి సంధి 4) అనునాసిక సంధి
12. పూరెమ్మను చూసి సంతసమొందె! (పదాన్ని విడదీయండి) ( )
    1) పూ + రెమ్మ 2) పుష్ప + రెమ్మ
    3) పూవు + రెమ్మ 4) పూవు + కొమ్మ

**13.** చంపకవతి పట్టణం గలదు (ఏ సమాసం) ( )

1) ద్విగు సమాసం
2) ద్వంద్వ సమాసం
3) అవధారణా పూర్వపద
4) సంభావనా పూర్వపద

**14.** అవ్యయీభావ సమాసం (ఉదాహరణను గుర్తించండి.) ( )

1) భారతదేశం
2) మనోరథం
3) యథాశక్తి
4) షడ్రుచులు

**15.** మ, స, జ, స, త, త, గ (ఏ పద్యానికి చెందిన గణాలు?) ( )

1) ఉత్పలమాల
2) చంపకమాల
3) మత్తేభం
4) శార్దూలం

**16.** మత్తేభం (యతి స్థానం ఎన్నో అక్షరమో గుర్తించండి.) ( )

1) 14
2) 13
3) 10
4) 11

**17.** స్థిరతర ధర్మవర్తన ప్రసిద్ధికి నెక్కిన వాని నొక్కము (ఏ పద్య పాదమో గుర్తించండి) ( )

1) ఉత్పలమాల
2) చంపకమాల
3) ఆటవెలది
4) తేటగీతి

**18.** మా పొలంలో బంగారం పండింది. (ఏ అలంకారమో గుర్తించండి) ( )

1) వృత్యానుప్రాస
2) యమకం
3) అతిశయోక్తి
4) ఉత్ప్రేక్ష

**19.** జేవురు మీరు కన్నుగవతో, నాస్పంద దోష్టంబుతో, ఘనహుంకారముతో (ఏ అలంకారమో గుర్తించండి) ( )

1) ఉత్ప్రేక్ష
2) స్వభావోక్తి
3) అర్థాంతర న్యాస
4) అతిశయోక్తి

**20.** ఏదైనా ఒక అక్షరం మరలా మరలా ఆవృతి చెందినట్లయితే అది ఏ అలంకార లక్షణం? ( )

1) ఛేకానుప్రాస
2) లాటానుప్రాస
3) యమకం
4) వృత్యానుప్రాస

**రచయిత: కె. లీలాకుమార్**



www.eenadupratibha.net